Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి సెల్: 9440815774

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 140 | saturday : 10.05.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :140 | శనివారం : 10.05.2025 | వెల : 3 | పేజీలు : 4

# 'ఆకాశ్' క్షిపణి

## పాకిస్థాన్‌పై ఉరుమై.. భారత ఆర్మీకి తురుపై..

పాకిస్థాన్ డ్రోన్ దాడులను తిప్పికొట్టడంలో ఆకాశ్ క్షిపణి వ్యవస్థదే కీలక పాత్ర!

డ్రోన్స్‌తో చేస్తున్న దాడులను సమర్థవంతంగా తిప్పికొడుతోంది.

ఆకాశ్‌ను సమర్థవంతంగా ఉపయోగించిన భారత్.. పెద్ద ఎత్తున ఆకాశ్ మిసైల్స్ మోహరింపు



## జమ్మూ కాశ్మీర్‌లో తెలుగు జవాన్ మురళీ నాయక్ వీరమరణం



- పాక్ కాల్పుల్లో మృతి చెందిన జవాన్ మురళీ నాయక్
- మురళీ నాయక్ స్వస్థలం సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లితండా
- కల్లితండాకు మురళీ నాయక్ పార్థివదేహం

2లో

### దెబ్బ మీద దెబ్బ..

## భారత్ దాడులతో పాక్ బెంబేలు

- తెహ్రిక్‌ఇ-తాలిబన్ దాడుల్లో 20 మంది పాక్ సైనికులు హతం
- షెహబాజ్ పిరికిపంద అంటూ పాక్ ఎంపీలు ఆగ్రహం
- పార్లమెంటులో మాట్లాడుతూ కన్నీళ్లు పెట్టుకున్న అధికార పార్టీ ఎంపీ అయిన ఇక్బాల్

2లో

### తప్పుడు ప్రచారాల్లో పాక్ ఆరితేరింది

- పాకిస్థాన్‌లోని నాలుగు గగనతల రక్షణ వ్యవస్థలపై దాడులు చేశా
- ఒక ఏడీ రాడార్ వ్యవస్థను ధ్వంసం చేసినట్లు భారత్ వెల్లడి
- పాక్ తన దుశ్చర్యలను అంగీకరించే బదులు.. భారత్‌పై దుష్ప్రచారం చేస్తోంది
- విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ

## అమల్లోకి పౌర రక్షణ చట్టం



- అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో పౌర రక్షణ చర్యలను పెంచాలని ఉత్తర్వులు
- అత్యవసర సేకరణ కోసం పౌర రక్షణ నియమాల కింద అత్యవసర అధికారాలను ఉపయోగించాలి
- భారత భూభాగాన్ని రక్షించడానికి అవసరమైన చర్యలను నిర్వహించడానికి అవకాశం కల్పిస్తుంది





## తగినంత నిల్వలు అందుబాటులో ఉన్నాయి

- భారత్-పాక్ ఉద్రిక్తతలు.. నిత్యావసర నిల్వలపై కేంద్రం కీలక ప్రకటన!
- దేశంలో కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువుల కొరత లేదు
- కేంద్రం ప్రజలకు హామీ ఇచ్చింది.
- అన్ని నగరాల్లో ఈ వస్తువుల సరఫరాను స్థిరంగా ఉంచడానికి ప్రయత్నిస్తున్నాం

## హంద్రీనీవా ప్రాజెక్టు పూర్తయితే ప్రతి ఎకరాకు సాగునీరు

- జూలై 10న నీరు విడుదల చేస్తాం
- పనుల పూర్తికి రూ. 3,873 కోట్లు ఖర్చు
- గత పాలకుల నిర్లక్ష్యంతో హంద్రీనీవా ప్రశ్నార్థకం
- కూటమి ప్రభుత్వం వచ్చాక శరవేగంగా పనులు
- హంద్రీనీవా సుజల స్రవంతి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించినలో సీఎం



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, ఉరవకొండ**

హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు పనులు పూర్తయితే ప్రతి ఎకరాకూ సాగునీరు అందిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం చాయాపురంలో హంద్రీనీవా సుజల స్రవంతి పనులను శుక్రవారం సీఎం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. జూలై 10న హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా నీటిని విడుదల చేస్తాం. ప్రాజెక్టులో ఫేజ్ %-% 1, 2 కింద 554 కి.మీ. మేర కాలువ లైనింగ్, వెడల్పు పనులకు రూ.3,873 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. - మిగతా3లో

## ఆర్మీ చీఫ్‌కు కేంద్రం స్పెషల్ రైట్స్

- అవసరమైతే వారిని కూడా రంగంలోకి!!
- ఆర్మీ చీఫ్‌కు కేంద్రం అధికారాలు
- అవసరమైతే టెరిటోరియల్ ఆర్మీని పిలిపించండని సూచనలు

## భారత్ - పాక్ వార్.. తెలుగు రాష్ట్రాల్లోని ఆ ప్రాంతాల్లో హైఅలర్ట్



- సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్‌లను నమ్మవద్దు
- ప్రభుత్వం ఇచ్చే అధికారిక సమాచారాన్నే నమ్మాలని పోలీసులు
- ఆరు హైఅలర్ట్ జోన్లలో అక్టోపస్, లా అండ్ అండ్ పోలీసులు, టాస్క్‌ఫోర్స్ పోలీసులు పూర్తి స్థాయిలో దృష్టి

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ తెలుగు రాష్ట్రాల్లోని 14 ప్రాంతాల్లో హైఅలర్ట్ ప్రకటించారు. తెలంగాణలోని సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, శంషాబాద్ ఎయిర్‌పోర్టు, కూకట్‌పల్లి, నాంపల్లి, హైదరాబాద్ సెంట్రల్ బస్‌స్టేషన్, ట్యాంక్‌బండ్‌తో పాటు ఏపీలోని తిరుమల, విశాఖ ఆర్కే బీచ్, విజయవాడ రైల్వేస్టేషన్, విజయవాడ బస్‌స్టాండ్, ఎంజీ రోడ్‌లో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని కేంద్రం సూచించింది. హైదరాబాద్ అంతా కూడా అలర్ట్ జోన్‌లో ఉంది. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పర్యవేక్షణ కొనసాగుతోంది. డీజీ స్థాయి అధికారి హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ పర్యవేక్షణలోనే సూచనలు వెళ్తున్నాయి. సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్‌లను నమ్మవద్దని పోలీసులు, ప్రభుత్వం ఇచ్చే అధికారిక సమాచారాన్నే నమ్మాలని పోలీసులు చెబుతున్నారు. హైదరాబాద్‌లోని ఆరు హైఅలర్ట్ జోన్లలో అక్టోపస్, లా అండ్ అండ్ పోలీసులు, టాస్క్‌ఫోర్స్ పోలీసులు పూర్తి స్థాయిలో దృష్టి పెట్టాయి. - మిగతా3లో

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
జాతీయ తెలుగు దినపత్రిక
APTEL/2024/86143



## ఆర్మీ జవాన్ మురళి నాయక్‌కు
# జనసేన నాయకుల ఘననివాళులు



**కుప్పం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 09:**
కుప్పం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ నరేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుజాతి ముద్దుబిడ్డ ఆర్మీ జవాన్ మురళి నాయక్ మరణం భారతదేశ ప్రజలందరిని మరియు నన్ను తీవ్రంగా కలచి వేసింది. శత్రుదేశంతో వీరోచితంగా పోరాడి వీర మరణం పొందిన జవాన్ మురళి నాయక్‌కు నా యొక్క ఘన నివాళులర్పిస్తున్నాను, సరిహద్దులో తెలుగు నేల తెగువను చూపించి, నేలకొరిగిన భరతమాత ముద్దుబిడ్డ మురళి కుటుంబానికి దేశమంతా అండగా నిలుస్తుంది. ఆయన తెలియజేశారు.

## కాంట్రాక్ట్ లెక్చలర్లకు జీతాలు పెంచడంతో
# థాంక్యూ సీఎం సార్ కార్యక్రమం




**కుప్పం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 09:**
2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు యువగళం పాదయాత్రలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఇచ్చిన మాట ప్రకారం కాంట్రాక్ట్ లెక్చలర్లకు జీతాలు పెంచడంతో థాంక్యూ సీఎం సార్ కార్యక్రమాన్ని కాంట్రాక్ట్ లెక్చలర్లు కుప్పంలో నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు కాంట్రాక్టు లెక్చరర్లు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, జిమ్ దాము,టిడిపి నాయకులు పాల్గొని ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి సమస్యలు తీరుస్తున్నట్లు వారు తెలియజేశారు.


# నగరంలో గంగమ్మ జాతరలు.. మెరుగ్గా ఏర్పాట్లు.
## కమిషనర్ పి నరసింహ ప్రసాద్



**చిత్తూరు,చిత్తూరు ఎక్స్‌ప్రెస్, మే 09:**
చిత్తూరు నగరంలో జరగనున్న గంగమ్మ జాతరల సందర్భంగా ఏర్పాట్లు మెరుగ్గా చేయాలని నగర కమిషనర్ పి నరసింహ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ నగరంలో గంగమ్మ జాతరలో జరిగే బజారు వీధి, గిరింపేట, సంతపేట, మురకంబట్టు, పంచాలిపురం, కొంగారెడ్డిపల్లి, కట్టమంచి, దొడ్డిపల్లి ప్రాంతాల్లో పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న గంగమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. జాతర జరిగే పరిసరప్రాంతాల్లో పారిశుద్ధ్యం మెరుగ్గా ఉంచాల ని, జాతర జరిగే రోజుల్లో వ్యర్థాలను ఎప్ప టికప్పుడు తొలగించేలా సిబ్బందిని షిఫ్ట లవారీగా కేటాయించాలన్నారు. భక్తుల సమర్పించే అంబలిని ఎప్పటికప్పుడు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులకు తాగునీటికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. బారికేటింగ్ వ్యవస్థ పక్కాగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## కుప్పం శ్రీప్రసన్న తిరుపతి గంగమాంబ అమ్మ వారిని దర్శించుకున్న
## ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్సీ, జిల్లా కలెక్టర్

**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 09:**



కుప్పం పాతపేటలో నెలవైన శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ అమ్మవారిని శుక్ర వారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, జిల్లాకలెక్టర్ సుమిత్ కుమార్ దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ వారికి ఆలయ కమిటీ చైర్మన్ రవి చంద్రబాబు స్వాగతం పలికారు. అనంతరం ప్రభుత్వ విప్ మరియు జిల్లాకలెక్టర్ అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో విద్యుత్ అంతరాయానికి ప్రజల సహకరించాలి.

**వీ.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే09:**
వీకోట మండలం, శాంతిపురంలో గల విద్యుత్ సబ్ కార్యాలయము నందు తలెత్తిన మరమ్మత్తుల వలన రేపు అనగా శనివారం రోజు మరమ్మత్తల సరేలే కారణ వలన వీ.కోట, శాంతిపురం, రామకుప్పం మండలాలలో విద్యుత్ మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిలిపివేస్తామని కావున ఈ మండలాల్లోని ప్రజలు విద్యుత్ అధికారులకు సహకరించాలని విద్యుత్ శాఖ పత్రిక ముఖంగా తెలియజేసినది.

## గుడిపల్లి మండలంలో భూగర్భ జలాల
# పెంపునకు అవసరమైన చర్యలు చేపట్టండి:
## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**గుడిపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 09:**
కుప్పం నియోజకవర్గం గుడిపల్లి మండలంలో భూగర్భ జలాల పెంపునకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్, ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్‌తో కలసి క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కుప్పం నియోజక వర్గం గుడిపల్లి మండలంలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి తీసుకొంటున్న చర్యలపై గుడిపల్లి మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆర్ డబ్ల్యూ ఎస్,ఎం పిడిఓ, ప్రజా ప్రతినిధులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. గుడిపల్లి మండలంలో ప్రస్తుతం ఉన్న నీటి వనరులను సద్వినియోగం చేసుకుంటూ అవసరమైన చోట బోర్లు వేసేందుకు గల అవకాశాలను పరిశీలించాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను, ఎంపీడీఓను ఆదేశించారు. జిల్లాలో భూగర్భ జలాలు నీటి మట్టం నకు సంబంధించి గుడిపల్లి మండలం చివరిస్థానంలో కలదని, ఇందుకు శాశ్వత పరిష్కారం కోసం ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకంలో చెరువులను బలోపేతం చేయడం, పూడిక తీత పనులు చేపట్టడం, చెరువుల అను సంధానం పనుల చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఇండోర్ క్రికెట్ కోర్ట్ ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ థామస్
## మానసిక ఉల్లాసం కోసం క్రీడలు ఎంతో అవసరం..
## ఎమ్మెల్యే డాక్టర్ థామస్



**ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 09:**
మానసిక ఉల్లాసం కోసం క్రీడలు ఎంతో అవసరమని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు శుక్రవారం గంగాధర్ నెల్లూరు మండలం పాపిరెడ్డి పల్లె గ్రామంలో రుషేంద్ర రెడ్డి సొంత నిధులతో ఏర్పాటుచేసిన ఇండోర్ క్రికెట్ కోర్టును,స్టేజి ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ప్రారంభించారు అనంతరం ఇండోర్ క్రికెట్ కోర్టులో ఎమ్మెల్యే కుమారుడు డాక్టర్ రాహుల్ బౌలింగ్ చేయగా ఎమ్మెల్యే డాక్టర్ థామస్ క్రికెట్ ఆడారు.. అలాగే ఎమ్మెల్యే తనయుడు రాహు ల్ బ్యాటింగ్ చేయగా ఎమ్మెల్యే డాక్టర్ థామస్ బౌలింగ్ చేయడంతో ఇండోర్ క్రికెట్ కోర్టు వారి క్రికెట్ ఆటను నియోజకవర్గ టిడిపి నాయకులు ఆసక్తిగా తిలకించారు అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ థామస్ కుటుంబ సభ్యులను క్రేన్ ద్వారా గజమాలతో రుషేంద్ర రెడ్డి ఘనంగా సన్మానించి సత్కరించారు అనంతరం అనంతరం ఋష్యేంద్ర రెడ్డి మాట్లాడుతూ జన్మభూమి ఋణం తీర్చుకోవడానికి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశానని రుషేంద్ర రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల అధ్యక్షుడు దేవ సుందరం యాదవ్ సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, టిఎన్‌టియుసి నియోజకవర్గ కార్యదర్శి రుషేంద్ర రెడ్డి, ఉమేష్ రెడ్డి గిరిబాబు విజయ్ కుమార్ మురుగయ్య పాపిరెడ్డి పల్లి తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పాల్గొన్నారు.

# వందేమాతరం అని నినదించండి
## బిసి విభాగం, తెలుగుదేశం పార్టీ



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 09:**
శ్రీకాళహస్తి భారతదేశ సమగ్రతను దెబ్బ తీయాలని చూస్తున్న పొరుగు దేశమైన పాకిస్తాన్ కుట్రలను అడ్డుకోవడానికి మనందరం కలిసికట్టుగా భారత ప్రభు త్వానికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని, అందులో భాగంగానే ప్రతీ ఒక్క భారతీయుడు వందేమాతరమంటూ నినదించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు పిలుపునిచ్చారు.అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు వెళుతున్న భారతదేశాన్ని చూసి ఓర్వలేని పాకిస్తాన్ తన కుట్రపూరి తమైన వైఖరితో తీవ్రవాదాన్ని పెంచి పోషి స్తూ, ముష్కర మూకలను మన దేశంలోకి జొప్పించి అస్థిర పరచాలన్న కుట్రను భగ్నం చేయడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రతీ చర్యకు యావత్ భారత దేశం అండగా నిలబడాలని పిలుపుని చ్చారు. పాకిస్తాన్ ప్రోద్బలంతో దేశంలోకి జొరబడాలని చూస్తున్న తీవ్రవాదులను, వారికి మద్దతుగా నిలుస్తున్న పాకిస్థాన్ సేనలను అడ్డుకోవడానికి తనవంతుగా సేవలందించడానికి ముందుకు వచ్చిన సత్యసాయి జిల్లా, పెనుకొండ శాసనసభ నియోజకవర్గం, గోరంట్ల మండలానికి చెందిన మురళి నాయక్ అనే సైనికుడు ప్రాణాలు కోల్పోవడం విషాదకరం అని, దేశం కోసం ప్రాణాలర్పించిన అమర వీరుడు మురళి నాయక్ కు శుక్రవారం రోజు స్థానిక పూసల వీధి కూడలిలో ఆయన చిత్రపటాన్ని ఉంచి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డా.జి.దశరధా చారి,రెడ్డివారి గురవారెడ్డి,మిన్నల్ రవి, గాలి మురళి నాయుడు,రావిళ్ళ ముని రాజా నాయుడు,డా.నివేదిత మోరె, నాగ మల్లి దుర్గాప్రసాద్, డా.యం.ఉమేష్ రావు,పేట బాలాజీ రెడ్డి,కాసరం రమేష్, వజ్రం కిషోర్, దొరైరాజ్ రెడ్డి, మునిరాజా యాదవ్, డి.వి.నారాయణ,కోట చంద్ర శేఖర్, కె.వి.ప్రతాప్, మురళి, షేక్ మహ బూబ్ బాషా, చాన్ బాషా, యం.యస్. రెడ్డి, నాగరాజు, భాస్కర్, మణికంఠ, ఆనంద్ గౌడ్, రమేష్, సతీష్, కిరణ్, వినోద్, వెంకటస్వామి, సురేష్, లోకేష్, నూర్ మొహమ్మద్, చాన్ బాషా, ముజీబ్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వీర జవాన్ మురళి నాయక్
## చిత్రపటానికి ఎమ్మెల్యే డాక్టర్ థామస్ నివాళు



**ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మే 09:**
పాకిస్తాన్ సైన్యం జరిపిన కాల్పుల్లో వీరమరణం పొందిన వీర జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి ఎమ్మెల్యే డాక్టర్ థామస్ నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మాట్లా డుతూ పాకిస్తాన్ ఉగ్రవాదులకి ఇండియా మన దేశంమధ్య యుద్ధం జరుగుతున్నది, ఈ యుద్ధంలో పాక్ సైన్యం జరిపిన కాల్పుల్లో వీరజవాన్ మురళి నాయక్ ప్రాణాలు కోల్పోయా జరు ఆయన కోల్పోవడం చాలా విషాదకం అని తెలిపారు అలాగే వీర జవాన్ మురళి నాయక్ కోసం రెండు నిమిషాలు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి రాజేంద్రన్ మండల అధ్యక్షుడు జయశంకర్ నాయుడు బిజెపి మండల అధ్యక్షుడు జ్యోతి రెడ్డి, నియోజకవర్గం ఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్ ఆర్‌టిఐ చిత్తూరు జిల్లా అధ్యక్షుడు జయరాజ్ దసరాజు లోకేష్ జీవన్ గురునాథం తదితరులు పాల్గొన్నారు.

# భారత సైన్యానికి సెల్యూట్ తలపా దామోదరం రెడ్డి



**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మే 09:**
శ్రీకాళహస్తి పహల్గాం ఉగ్రదాడితరువాత పాకిస్తాన్ ఉగ్ర స్థావరాల పై జరుగుతున్న టువంటి సింధూర్ ప్రతిఘటన చర్యలో భారతదేశ సైనిక త్రివిధ దళాలు క్షేమంగా విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ రేణిగుంట మండలం వెదల్లచెరువు ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.తలపా దామోదరం రెడ్డి. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకి స్తాన్ ఉగ్రముకలపై విరోచితంగా పోరాడు తున్నటువంటి భారతదేశ సైనిక దళాలు విజయం సాధించాలని అని అన్నారు. అదేవిధంగా తీవ్రవాదుల ఉనికి మానవ మునుగడుకు ముప్పని అటువంటి వారి పట్ల భారతదేశ ప్రభుత్వ చర్యలు గర్వించ దగ్గ విషయమని ఇటువంటి సమయంలో భారతదేశంలో ప్రతి ఒక్కరూ ఏకమై భారతదేశం యొక్క ఐక్యతను చాటాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల అధ్యక్షులు చెరుకుతోట రాహుల్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి, రవి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**చౌడేపల్లి, చిత్తూరు ఏక్స్ ప్రెస్, మే 09:**
గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం చౌడేపల్లి మండలంలో చోటుచేసుకుంది. ఎస్సైనాగేశ్వరావు కథనం మేరకు చౌడేపల్లి పరిధిలోని గడ్డంవారిపల్లి మార్గంలో గల యానాదిపాలెంకు చెందిన రెడ్డప్ప 31 కూలి పనులు చేసుకుంటూ జీవించేవాడు, ఈ క్రమంలో చిన్న ఎలుకుంట్ల వద్ద మామిడి తోటలో కాపలాకని కూలి కుదుర్చుకున్నాడు. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి మామిడి తోట వద్దకు కాలినడకన వెళుతున్న రెడ్డప్పను చౌడేపల్లి పుగనూరు మార్గంలోని చిన్న ఎల్లకుంటకు సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొన్నది, ఈ ప్రమాదంలో రెడ్డప్ప అక్కడికక్కడే మృతిచెందగా అతని రోడ్డు నుంచి తీర్చుకుంటూ వెళ్లి పొలాల్లోకి పడేసి గుర్తు తెలియని వ్యక్తులు వెళ్లిపోయారు. ఈ మేరకు మృతుడి భార్య రాజేశ్వరి ఫిర్యాదుపై కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసును దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# యుద్ధ వీరుడు వీర జవాన్ మురళికి ఘన నివాళి

**చౌడేపల్లి, చిత్తూరు ఏక్స్ ప్రెస్, మే 09:**



యుద్ధ క్షేత్రంలో వీరమరణం పొందిన ఆర్మీ జవాన్ ఆత్మశాంతి చేకూరాలని వైకాపా రాష్ట్ర విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్ ఆధ్వర్యంలో సంతాప సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ సత్యసాయి జిల్లాకు చెందిన, ఆర్మీ జవాన్ మురళి నాయక్ యుద్ధ భూమిలో ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిన వెంటనే గురయ్యామన్నారు. దేశం కోసం మురళి నాయక్ వీర మరణం పొద్దాడని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. మురళి నాయక కుటుంబ సభ్యులకు తన ప్రగాఢసంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేశారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మురళి నాయక్ కుటుంబానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలుగా అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు విద్యార్థి విభాగ నాయకులు పాల్గొన్నారు.

# హంద్రీనీవా ప్రాజెక్టు పూర్తయితే ప్రతి ఎకరాకు సాగునీరు

-మొదటిపేజీ తరువాయి

గత పాలకుల నిర్లక్ష్యంతో ఐదేళ్లు హంద్రీనీవా పనులు ఆగిపోయాయని, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పనులను శరవేగంగా పూర్తి చేస్తోందని అన్నారు. 1996, మార్చి 11వ తేదీన నేను ఉరవకొండ నియోజకవర్గంలో హంద్రినీవాకు శంకుస్థాపన చేశాను. ప్రియతమ నేత ఎన్టీఆర్ కల హంద్రినీవా. ఆనాడు రాయలసీమకు నీరు లేదు. ఎడారిగా మారిపోతుందని అందరూ చేతులెత్తేశారు. అలాంటి పరిస్థితుల్లో నమ్మకం కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్. మిగులు జలాలు వాడుకునే అవకాశం ఏపీకి ఉందని భావించిన ఎన్టీఆర్ హంద్రినీవా, గాలేరు, నగరి, తెలుగుగంగ వంటి ప్రాజెక్టులు తెచ్చి సీమ దశదిశా మార్చే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత నేను ముఖ్యమంత్రి అయ్యాక సీమకు ఏం చేయాలో అన్నీ చేశాను. రాయలసీమ రాళ్ల సీమ అని చాలామంది అన్నారు. రతనాలసీమ చేస్తానని ఆరోజు చెప్పాను. మొన్నటి ఎన్నికల్లో కూటమికి జిల్లా వాసులు పట్టం కట్టారు. శ్రీశైలం రిజర్వాయర్ నుంచి కుప్పం వరకూ హంద్రినీవా 770 కిలోమీటర్లు పొడవుంది. ఇది ఆసియాలోనే పొడవైనది. ప్రాజెక్టు పూర్తయితే ఫేజ్%-%1 కింద కర్నూలు జిల్లాలో 77,094, నంద్యాల జిల్లాలో 2,906, అనంతపురం జిల్లాలో 1,18,000 ఎకరాలు... మొత్తం 1,98,000 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఫేజ్%-%2 కింద అనంతపురం జిల్లాలో 33,617, సత్యసాయి జిల్లాలో 1,93,383, కడప జిల్లాలో 37,500, చిత్తూరు జిల్లాలో 1,40,000 ఎకరాలు కలిపి మొత్తం 4,04,500 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఈ నీటితో హార్టికల్చర్ పంటలు వేసుకుంటే రైతాంగం ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఇజ్రాయిల్ దేశంలో అప్పట్లోనే మైక్రో ఇరిగేషన్ తో పంటలు పండించేవారు. ఈ విధానానికి దేశంలో మనమే మొదటిగా శ్రీకారం చుట్టాం. గత ఐదేళ్లలో డ్రిప్ , మైక్రో ఇరిగేషన్ పథకాలు ఇవ్వలేదు. దేశంలోనే 90 శాతం డ్రిప్ ఇరిగేషన్ కు సబ్సిడీ ఇచ్చేది ఏపీ ప్రభుత్వమే . పోలవరం%-%బనకచర్ల పూర్తయితే రాష్ట్ర ముఖచిత్రం మారిపోతుంది. 2 వేల టీఎంసీల నీరు గోదావరి నుంచి సముద్రంలోకి పోతోంది. అందులో 300 టీఎంసీ నీరు మనం తెచ్చుకోగలిగితే



రాష్ట్రమంతా సస్యశ్యామలం అవుతుంది. ప్రతి ఎకరాకు నీరు అందుతుంది. రైతులు బంగారం పడిస్తారు. ప్రాజెక్టు కోసం రూ. 81 వేల కోట్లు కావాలి. సంకల్పం ఉంటే అదే దారి చూపుతుంది. పోలవరం నుంచి బనకచర్ల వరకూ నీరు తెస్తే నా జీవితం సార్థకమవుతుంది.

**ఉరవకొండకు హామీలు..**

ఉరవకొండకు టెక్స్ టైల్ పార్క్ మజూరు చేస్తున్నాం. గొట్టిపాడు దగ్గర బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తాం. కొట్టాలపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేస్తున్నాం. జీడిపల్లి నిర్వాసితులకు వెంటనే పరిహారం అందిస్తాం. 40 వేల ఎకరాల్లో మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు పునరుద్ధరిస్తాం. రామసాగరం బ్రిడ్స్ ,జీడిపల్లి, భైరవారి తిప్ప , పేరూరు సహా అన్నింటికి ప్రాధాన్యత ఇచ్చి పూర్తిచేస్తాం. చాయాపురం గ్రామాభివద్ధికి ప్రభుత్వ పరంగా సహాయం అందిస్తాం.

**పీ4తో పేదరిక నిర్మూలనకు శ్రీకారం**

అభివద్ధి వికేంద్రీకరణ గురించి ఆలోచిస్తున్నాను. పేదరికం నుంచి అందరినీ పైకి తేవాలి. నేను అవకాశాలను ఉపయోగించుకుని అంచెలంచెలుగా ఎదిగాను. సమాజంలో పైకొచ్చిన 10 శాతం మంది కింద స్థాయిలో ఉన్న 20 శాతం మందిని ఆదుకోవాలి. 2029 నాటికి పేదరికం లేని సమాజాన్ని తయారుచేయడం నా లక్ష్యంగా పెట్టుకున్నాను. ఉగాది రోజున పీ4కు శ్రీకారం చుట్టాం అని పేర్కొన్నారు.

**పేద కుటుంబానికి అండగా..**

బంగారు కుటంబానికి ఎంపికైన సాయాపురం గ్రామస్థురాలు పార్వతి మాట్లాడుతూ

నాకు నలుగురు పిల్లలు. వారిలో ముగ్గురు ఆడపిల్లలు. రెండేళ్ల క్రితం కరెంటు షాక్ కొట్టడంతో మా ఆయన ఆరోగ్యం పాడయ్యింది. ఆయన ఏం సంపాదించలేదు. కూలి పనికి వెళ్లి నేనే కుటుంబాన్ని పోషిస్తున్నాను. ఉండటానికి ఇల్లు ఇచ్చి, నా భర్తకు ఉపాధి కల్పించాలని సీఎంను కోరారు. సీఎం వెంటనే స్పందిస్తూ ఇల్లు నిర్మించడంతో పాటు నలుగురు పిల్లలకు ఒకొక్కరికి రూ. లక్ష డిపాజిట్ చేస్తాం. తల్లికి వందనం కింద రూ. 15 వేలు ఇస్తాం. ఆమెకు ఉపాధి, ఆమె భర్తకు ఉద్యోగం ఇచ్చే బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. రూ. 5 వేల పెట్టుబడితో వ్యాపారం మొదలుపెట్టి రూ. 250 కోట్ల టర్నోవర్ స్థాయికి ఎదిగిన అనంతయ్య పార్వతి కుటుంబాన్ని ఆదుకుంటానని ముందుకొచ్చారు.

# అడ్డగోలు అబార్షన్లు

**నల్గోండ :** నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో ఆర్ఎంపీ క్లినిక్లు, అనుమతి లేని రక్త పరీక్షా కేంద్రాలు.. ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుంటున్నాయి. విచ్చలవిడి వైద్యంతో ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.పరిధి దాటి వైద్యం చేస్తున్న కొందరు ఆర్ఎంపీలు పేదల ప్రాణాలు తీస్తున్నారు. ఆర్ఎంపీ బోర్డుతో కొందరు ఇష్టారీతిన వైద్యం చేస్తున్నారు. ప్రాథమిక చికిత్స చేయాల్సిన వారు రోజుల తరబడి వచ్చీరాని వైద్యం చేస్తున్నారు. రోగి ప్రాణాలకే ప్రమాదం వచ్చేలా వ్యవహరిస్తున్నారు.లింగనిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం. ఈ పరీక్షలు నిర్వహించినట్టు తేలితే కఠినశిక్షలు అనుభవించక తప్పదు. అందుకే వైద్యు లు ఈ పరీక్షలు చేయడానికి నిరాకరిస్తుంటారు. పుట్టబోయే బిడ్డ ఆడా..మగా అన్నది తెలుసుకోవడానికి ప్రయత్నించడం కూడా నేరం. ఈ విషయంలో డాక్టర్లు అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తుంటారు. ఎవరు ఎన్ని రకాలుగా ఒత్తిళ్లు తెచ్చినా పుట్టబోయే బిడ్డడఆడా మగా అన్నది వెల్లడించరు.కానీ కొందరు అక్రమార్కులైన డాక్టర్లు మాత్రం దీన్నో ఆదాయవనరుగా చూస్తున్నారు. పుట్టబోయేది అమ్మాయి అని తేలితే కమిషన్లకు కక్కుర్తి పడి భ్రూణహత్యలకు పాల్పడుతున్నారు. కొంత మంది వైద్యరంగంలో మాఫి యాగా ఏర్పడి ధనార్జనే ధ్యేయంగా వ్యవహరించారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు సంబంధిత అధికారులు కన్నీళ్లు హడావుడి చేస్తున్నారు. తర్వాత చూసి చూడనట్లు వ్యవహిస్తున్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో హాలియా పట్టణ కేంద్రం లింగ నిర్ధారణకు, అబార్షన్లకు కేరాఫ్‌గా మారింది. ఆస్పత్రులు భ్రూణ హత్యలకు ప్రసిద్ధి చెందాయి. ఇటీవల తిరుమలగిరి సాగర్ ప్రాంతంలోనూ లింగనిర్ధారణ పరీక్షలు ఉన్నాయి. కొంతమంది ఆర్ఎంపీలు మిడియేటర్లుగా ఉంటూ ఈ దందా సాగిస్తున్నారు.అబార్షన్ చేయటానికి ఒక్కొక్కరి నుంచి రూ.25వేలు వసూలు..లింగ నిర్ధారణ పరీక్షలు చేసి..అబార్షన్ సాగర్ నియోజకవర్గ హాలియా పట్టణ కేంద్రం చుట్టుపక్కల ప్రాంతాల్లో ఆర్ఎంపీలు వైద్యులుగా కన్నా కమిషన్ ఏజెంట్లగానే ఎక్కువ సంపాదిస్తున్నారు. ఇక్కడ జరిగే మరో దారుణం.. కొన్నిసార్లు స్కానింగ్లో అమ్మాయన్న విష యం స్పష్టంగా తేలకపోయినాడఅబార్షన్ డబ్బుల కోసం గర్భస్థ శిశువు అమ్మాయే అని చెబుతున్నారు కొందరు వైద్యులు.అబార్షన్ పూర్తయ్యాక అసలు విషయం తెలిసినా తల్లిదండ్రులు ఏం చేయలేక తేలుకు ట్టిన దొంగల్లా ఉండిపోతున్నారు. ఆడపిల్లా? మగపిల్లాడా అని చెప్పటానికి కోడ్ లాంగ్వేజ్..అసలు లింగనిర్ధారణ చేయడం, ఆడపిల్ల అని తేలితే అబార్షన్ చేయడం చట్టవిరుద్ధమని తెలిసినా.. ఆర్ఎంపీల మధ్య వర్తిత్వం లేకుండా వచ్చే గర్భిణులకు లింగనిర్ధారణ పరీక్షలు జరిపినప్పటికీ పుట్టబోయే బిడ్డ ఆడా, మగా అన్నది చెప్పరు.ఆర్ఎంపీ ద్వారా వస్తే మాత్రండపుట్టబోయేది ఎవరో తెలుసుకోవడం చిటికెలో పని. అయితే ఇది చట్టరీత్యా నేరం కాబట్టిడఎవరూ నేరుగా మాట్లాడుకోరు. ఎలాంటి వైద్య పరమైన రసీదులూ ఉండవు. పుట్టబోయేది ఎవరో తెలుసుకునేందుకు డాక్టర్లకు, రోగులకు మధ్య ఓ కోడ్ లాంగ్వేజ్ ఉంటుంది. చిటికెనవేలు చూపిస్తే అబ్బాయని, రెండు వేళ్లు చూపిస్తే పాప అన్నది అక్కడికి వచ్చిన అందరికీ అర్థమవుతుంది.ఆర్ఎంపీలు అనేకమంది ప్రయివేట్ నర్సింగ్ హోమ్లకు కమిషన్ ఏజెంట్లుగా పనిచేస్తూ భారీగా సంపాదిస్తున్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు,ఆడపిల్లంటే



చిన్నచూపు, ప్రజల్లో అవగాహనారాహిత్యం వంటివి ఆర్ఎంపీలకు, అక్రమంగా డబ్బులు సంపాదిం చాలనుకునే డాక్టర్లకు వరంగా మారుతున్నాయి. వైద్యారోగ్య శాఖ అధికారులు ప్రైవేటు ఆసుపత్రులపై అరకొర నిఘా వేస్తున్నారునిబంధనలు అతిక్రమించిన ఆసుపత్రి లపై నామమాత్రపు చర్యలు తీసుకుంటున్నారనే ఆరోపణలు ఇప్పుడు బలంగా వినిపిస్తున్నాయి. 'దొరికితేనే దొంగ.. లేకపోతే దొర..' అన్న చందాన ఆసుపత్రి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అక్రమ మార్గం పట్టిన వైద్యులు, సిబ్బంది భ్రూణ హత్యలు చేసి శిశువులను చిదిమేస్తుంటే, ఆ అమానుషాన్ని ఆపాల్సిన వైద్యారోగ్య శాఖ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ముడుపులకు ఆశపడుతున్నారు. దీంతో సామాన్యుల ప్రాణాలు గాలిలో దీపాలవుతున్నాయి. ప్రైవేట్ హాస్పిటల్స్ కాసుల దందాలో భాగం అవుతున్న ఆర్ఎంపీలకు చెక్ పెడితే అక్రమ అబార్షన్ అపడమే కాదు నకిలీ వైద్యుల ఆగడాలను అరికట్టవచ్చంటున్నారు. పల్లెల్లో ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా ముందుగా గుర్తొచ్చేది ఆర్ఎంపీ డాక్టర్లే.దేవుళ్లను ఎంతగా నమ్ముతారో అంతకన్నా ఎక్కువగా గ్రామాల్లో ఆర్ఎంపీలను నమ్ముతారు. కుటుంబంలో ఎవరికీ ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా ఆర్ఎంపిల దగ్గరకు పరుగెత్తుకుని వెళ్తారు. అయితే ఆ గుడ్డి నమ్మకమే ఆర్ఎంపీ డాక్టర్లకు కాసుల వర్షం కురిపిస్తుండగా కొన్నిసార్లు రోగుల ప్రాణాల మీదకు తెచ్చిపెడుతుంది. పల్లెల్లో ఆర్ఎంపిల క్లినిక్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తుండగా ఓ తెలుగు సిని మాలో చూసినట్లు అర్హత లేని శంకర్ దాదా ఎంబీబీఎస్ డాక్టర్లు ఇంజక్షన్ల దగ్గర నుండి మొదలుకొని సున్తి వంటి చిన్నపాటి ఆపరేషన్లు వరకు ఎంచక్కా చేసేస్తున్నారు. మరికొందరు అదే క్లినిక్‌కు అనుబంధంగా మెడిక ల్ షాప్స్, పాథాలజి లాబ్స్ నిర్వహిస్తూ రోగ నిర్ధారణ పరీక్షలు చేసేస్తున్నారు.గ్రామాల లో ఆర్ఎంపీల వద్ద వైద్యం చేయించుకొని రోగం ముదిరిపోయాక డాక్టర్ల దగ్గరికి పరిగెత్తేవారు చాలా మందే ఉన్నారు. అసలు ఆర్ఎంపీల వైద్యంతోనే ప్రాణం మీదికి తెచ్చుకొనే వాళ్లు కూడా ఉన్నారు. దీనికి కారణం జిల్లాలో జనాభాకు తగ్గట్టు వైద్యు లు లేకపోవడమే. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగ్గరి నుంచి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి దాకా అన్ని స్థాయిల్లో సరైన వైద్యం అందుబాటులో లేదు.ఇది నల్లగొండ జిల్లా లో ఆర్ఎంపీలకు కలిసి వచ్చింది. జబ్బు చేశాక దూర ప్రయాణం చేయడానికి ఓపిక లేక కొందరు... ప్రైవేటు ఆస్పత్రులంటే బిల్లులకు జడిసి ఇంకొందరు ఊళ్లలో అందుబా టులో ఉండే ఆర్ఎంపీల దగ్గరే వైద్యం చేయించుకుంటున్నారు. ఇదే అదునుగా వారు రోగుల నుంచి డబ్బులు దండుకుంటున్నారు.పట్టణాల్లో ఉండే ప్రైవేటు, కార్పొరేటు ఆస్పత్రుల యాజమాన్యాలతో.. వైద్యులతో కుమ్మక్కయి ఫలానా ఆస్పత్రికి వెళ్లండ ని రోగులను పంపిస్తున్నారు. ఆర్ఎంపీలు పంపిన రోగి వద్ద నుంచి ఆ ఆస్పత్రులు పరీక్షలు, స్కానింగ్లు అంటూ రూ.వేలకు వేలు గుంజుతున్నాయి. అందులో కొంతమొత్తం వీరికి కమిషన్గా చెల్లిస్తున్నాయి. ఆర్ఎంపీలు, ప్రైవేటు ఆస్పత్రుల వ్యాపారం మూడు పూవులు, ఆరుకాయలుగా సాగుతోంది.పట్టణాల్లో ఆస్పత్రి యాజమాన్యాలు ఓ నలుగురు పీఆర్వోలను నియమించుకుని, ఊరూరా తిరిగి గ్రామాల్లో ఉండే ఆర్ఎంపీలను కలిసి సంబంధాలు పెట్టుకుంటు న్నాయి. రోగులను తమ ఆస్పత్రులకు పంపేలా ఒప్పందం కుదుర్చుకుంటున్నాయి. వీటినే 'రెఫరల్' అంటారు.వీళ్లు పంపే రోగుల నుంచి వసూలు చేసే బిల్లుల్లో 30 నుంచి 40 శాతం ఆర్ఎంపీలకు రెఫరల్ చార్జీలుగా ఆస్పత్రి యాజమాన్యాలు ముట్టజెపుతున్నాయి. ఈ డబ్బుకు అలవాటు పడిన ఆర్ఎంపీలు అవసరం ఉన్నా లేకపోయినా తమ వద్దకు వచ్చే రోగులను పట్టణా ల్లోని ఆస్పత్రులకు పంపించడం మామూలైంది. ఈ మెడికల్ దందాతో సామాన్యులు దగా పడుతున్నారు.

## నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు విరాళం ఇవ్వండి

-మొదటిపేజీ తరువాయి

ఎమ్మెల్సీలు సైతం ముందుకు వచ్చి విరాళం ఇవ్వాలని సీఎం విజ్ఞప్తి చేశారు. సీఎం సూచన మేరకు నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ విరాళం ప్రకటించింది. ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా ఒకరోజు వేతనం విరాళంగా ఇవ్వాలని నిర్ణయించినట్లు డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ చంద్రమోహన్ తెలిపారు. సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో రేవంత్ రెడ్డి సైన్యానికి సంఘీభావంగా నిన్న సచివాలయం నుంచి ట్యాంక్ బండ్ వరకు సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మంత్రులు, పార్టీ నేతలు, కార్యకర్తలు, అధికారులు, యువత భారీగా పాల్గొన్నారు. పాకిస్థాన్ ఆగడాలకు బుద్ధి చెప్పే సమయం వచ్చిందని, అమాయకులైన వారిని చంపిన ముష్కరులను, వారిని దన్నుగా ఉన్న పాక్ సైన్యానికి గట్టిగా బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. మన సైన్యంతో పెట్టుకుంటే పాకిస్థాన్ నాశనం తప్పదని ఆయన హెచ్చరించారు

## భారత్ - పాక్ వార్..
## తెలుగు రాష్ట్రాల్లోని ఆ ప్రాంతాల్లో హైఅలర్ట్

-మొదటిపేజీ తరువాయి

పాక్ దాడుల నేపథ్యంలో టీటీడీ అధికారులను కేంద్ర హోంశాఖ అధికారులు అప్రమత్తం చేశారు. తిరుమల్లో తీసుకువాల్సిన భద్రతా చర్యలపై టీటీడీ అధికారులకు కేంద్ర హోం శాఖ అధికారులు పలు సూచనలను చేశారు. కేంద్రం ఆదేశాలు మేరకు తిరుమల్లో భద్రతను టీటీడీ మరింత పటిష్టం చేసింది. మరోవైపు భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో రాష్ట్రాలను కేంద్ర హోంమంత్రిత్వ శాఖ అప్రమత్తం చేస్తోంది. అన్ని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల చీఫ్ సెక్రటరీలకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ లేఖ రాసింది. అవసరమైన ముందు జాగ్రత్త చర్యలను సమర్థవంతంగా అమలు చేయడానికి పౌర రక్షణ నిబంధనల ప్రకారం అత్యవసర అధికారాలను ఉపయోగించాలని ఆదేశించింది. అలాగే దేశ వ్యాప్తంగా అన్ని పోర్టుల్లో భద్రత పెంచారు. భద్రతను రెండో లెవల్‌కు పెంచుతూ కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. భద్రతా పెంపు ఆదేశాలు వెంటనే అమలులోకి వస్తాయని షిప్పింగ్ డైరెక్టర్ జనరల్ తెలిపారు. పోర్టులు, షిప్పులు, టర్మీనల్స్‌లో కేంద్రం భద్రతను పెంచింది.

**స్టేషన్లలో భద్రత పెంచాం: సెంట్రల్ రైల్వే సిపిఆర్వో శ్రీధర్**

భారత్, పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో రైల్వే స్టేషన్లలో భద్రత పెంచామని సెంట్రల్ రైల్వే సీపీఆర్వో శ్రీధర్ అన్నారు. ఏబీఎన్-ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలో ఉద్యోగుల సెలవులను రద్దు చేశామన్నారు. ఆర్పీఎఫ్, ఇంటెలిజెన్సీ పోలీసుల నిఘా పెంచామని తెలిపారు. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలను రద్దు చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. సౌత్ సెంట్రల్ రైల్వే నుంచి గుజరాత్, ఢిల్లీ, రాజస్థాన్ రూట్లల్లో రైళ్ళు యధావిధిగా నడుస్తున్నాయని అన్నారు. సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి రైల్వే స్టేషన్‌పై ప్రత్యేకంగా నిఘా పెట్టామని శ్రీధర్ వెల్లడించారు.

## బ్యాంకింగ్ నుంచి వ్యవసాయంలో...

**మహబూబ్ నగర్ :** నాగర్‌కర్నూలు జిల్లా చారుగొండ మండలం జూపల్లికి చెందిన రైతు రంగప్రసాద్‌కు 70 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. రంగప్రసాద్ తనకున్న వ్యవసాయ భూమిలో మొక్కజొన్న విత్తులు విత్తాడు. అది ఏపుగా పెరిగింది. ఆ విత్తనాలు పక్కనే టొమాటో మొక్కలు కూడా నాటాడు. ఇలా టొమాటో, మొక్కజొన్న తోడూ నీడగా ఎదగసాగాయి. ప్రస్తుతం వేసవి కావడంతో పక్కనే ఏపుగా పెరిగిన మొక్కజొన్న మొక్కలు టొమాటో మొక్కలకు కొండంత అండగా నిలిచాయి. మాడుపగినే ఎండల నుంచి టొమాటో తోటను కాపాడుకోవటానికి రైతు రంగప్రసాద్ ఈ వినూత్న ఉపాయం ఇది. దూరం నుంచి చేసే ఎవరికైనా అది మొక్కజొన్న తోటలాగే కనిపిస్తుంది. కానీ దగ్గరికి వెళ్తే.. చేనంతా పచ్చగా టొమాటో పంట కనిపిస్తుంది.ఇలా వినూత్న పథంలో వ్యవసాయం చేస్తూ అధిక దిగుబడితో మంచి లాభాలు గడిస్తున్న రంగప్రసాద్ గతంలో బ్యాంకింగ్ రంగంలో ఉన్నతోద్యోగిగా పనిచేసేవారట. ఆయన నాలుగేళ్ల క్రితం ఉద్యోగం మనేసి సేంద్రియ వ్యవసాయం ప్రారంభించారు. తనకున్న 70 ఎకరాల పొలంలో ఐఫామ్స్‌ను స్థాపించారు. రకరకాల పండ్ల చెట్లు, కూరగాయలు, నాటుకోళ్లు, మేకలు ఇలా రకరకాల పంటలు పండిస్తున్నారు. అంతేనా.. గచ్చిబౌలిలో సొంతంగా స్టోర్ తెరచి తన పొలంలో పండిన పంటలను నేరుగా వినియోగదారులకు విక్రయిస్తున్నారు.ఎండల దాటికి పంటలన్నీ ఎండిపోతున్న తరుణంలో రంగప్రసాద్ మాత్రం టొమాటో, క్యాబేజీ, బ్రకోలి, లెట్యూస్ వంటి పంటలు సాగుచేస్తున్నారు. అయితే ఆయన పండించే అన్ని పంటల్లోనూ ఉత్తర ? దక్షిణ వరుసలుగా మొక్కజొన్న విత్తులు నాటారు. ఇలా ప్రతి 30 రోజులకోసారి కొత్త కూరగాయల ప్లాట్‌లో మొక్కలు నాటుతూ ఏడాది పొడవునా కూరగాయలు పండిస్తున్నారు. కూరగాయల మొక్కలను నాటేటప్పుడే మొక్కజొన్న విత్తులు కూడా వరుసల మధ్య విత్తుతున్నట్లు ఆయన తెలిపారు. అవసరమైతే మధ్యలో 15 రోజులకోసారి కూడా మొక్కజొన్న విత్తుతామని, అందువల్లనే తన పంట ఎప్పుడు చూసినా రకరకాల ఎత్తుల్లో మొక్కజొన్న మొక్కలు పెరుగుతూ కనిపిస్తాయన్నారు. ఇవి ఏపుగా పెరిగి వాటికి పక్కన ఉన్న కూరగాయ మొక్కలకు నీడను, చల్లదనాన్ని అందిస్తుండటంతో ఎండను తట్టుకొనే శక్తి వస్తోందని అన్నారు. తక్కువ కాలంలో ఏపుగా పెరిగే మొక్కజొన్నతో 3 డిగ్రీల సెల్సియస్ మేరకు పొలంలో ఉష్ణోగ్రత తక్కువగా ఉంటుందని.. ఫలితంగా కూరగాయల మొక్కలు సమృద్ధిగా పంటను అందిస్తాయని, ఇదే తన సృజనాత్మకత అని అంటున్నారు.

## కన్నుల పండుగల
## మృత్యుం జయశ్వరస్వామి రథోత్సవం





**చౌడేపల్లి, చిత్తూరు ఏక్స్ ప్రెస్, మే09:**

స్థానిక మృత్యుంజయశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం రథోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు బలిజ సంఘం ఆధ్వర్యం లో నిర్వహించే, ఈ రథోత్సవం ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా జరుగు తుంది, ఉదయాన్నే ఆలయ ప్రధాన అర్చ కులు స్వామి వాళ్లకు విశేషాలు అలంకర ణ నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను రథంలోకి తెచ్చి మడుగు మడుగుతేరు నిర్వహించారు. అనంతరం రథానికి వివిధ రకాల పుష్పాలను అలంక రించి అంగరంగ వైభవంగా రథోత్సవాన్ని నిర్వహించారు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ఆలయం వద్దకు చేరుకోవడంతో ఆలయంలో పండుగ వాతావరణం నెల కొంది కడియాల మురళి నానబాల గణేష్ పవన్ రాయల్ తదితరులు రథోత్సవంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. చల్లని పానీయాలు అందించారు.ఈ కార్య క్రమంలో బలిజ సంఘం నాయకులు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

